News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :278 | ఖమ్మం | శుక్రవారం, నవంబర్ 21, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఆడబిడ్డకో న్యాయం... అదానీకో న్యాయమా?



- అమెరికాలో అదానీపై కేసు... స్పందించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- ఆడబిడ్డకో న్యాయం... అదానీకో న్యాయమా? అని ప్రశ్న
- ఆధారాలు లేకపోయినా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేశారన్న కవిత
- అదానీపై ఆధారాలు ఉన్నప్పటికీ అరెస్ట్ చేయడం లేదని ఆగ్రహం

ఆరోపణలపై ఆడబిడ్డకో న్యాయం... అదానీకో న్యాయమా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అఖండ భారతంలో వేర్వేరు న్యాయాలు ఏమిటని ఆమె అభిప్రాయపడ్డారు. అదానీపై అమెరికాలో లంచం ఇవ్వజూపినట్లుగా కేసు నమోదు కావడంతో ఆమె స్పందించారు.
ఆధారాలు లేకపోయినప్పటికీ ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ అన్నారు. కానీ ఆధారాలు ఉన్నప్పటికీ అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఆరోపణలు

వివరాలు 2లో..




# 'పంచాయతీ' ఎన్నికలకు సర్కారు కసరత్తు

## జనవరిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు!

- ఆ లోపే ఆసరా పెంపు,
- రైతు భరోసా అమలు
- కులగణన ఆధారంగా రిజర్వేషన్లు
- స్థానిక సంస్థల్లో పాగాయే లక్ష్యంగా యాక్షన్ ప్లాన్
- సంక్రాంతి తర్వాతే పోలింగ్ ఉండే అవకాశం

వివరాలు 2లో..

:పంచాయతీ ఎన్నికలను జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆ లోపు ఆరు గ్యారెంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఆసరా పింఛన్లను రూ. 4 వేలకు పెంచాలని భావిస్తోంది. అదే విధంగా రైతు భరోసాను కర్షకుల ఖాతాల్లో జమ చేయనుందని తెలుస్తోంది. ఈ నెల 6 నుంచి ప్రారంభమైన కులగణ ఈ నెల 30తో ముగియనుంది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి స్థానిక ఎన్నికలను నిర్వహించనుంది. గ్రామాల్లో భూ వివాదాలకు కారణమైన ధరణి నిర్వహణ బాధ్యతను కూడా ప్రభుత్వం కేంద్ర సర్కారు సంస్థ ఎన్ ఐసీకి అప్పగించింది.త్వరలో కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని అమలు చేయనుంది.

## డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



వచ్చే నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నా యి. ఈ సమావేశాల్లో కీలక బిల్లులకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ముఖ్యంగా రెవెన్యూ సంస్కరణల్లో కీలకమైన ఆర్వోఆర్ చట్టాన్ని ఆమోదిస్తారు. దీని ద్వారా భూ సమస్యలకు చెక్ పెట్టొచ్చని ప్రభుత్వం

వివరాలు 2లో..

## ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై అరెస్ట్ వారెంట్



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై గురువారం( నవంబర్ 21, 2024) అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఆయనతో పాటు ఇజ్రాయెల్ రక్షణ శాఖ మాజీ మంత్రి యోవో గల్లాంట్, హమాస్ మిలిటరీ కమాండర్ మహ్మద్ డీఫ్ పై ఇంటర్నేషల్ క్రిమినల్ కోర్ట్ అరెస్ట్ వారెంట్స్ జారీ చేసింది.యుద్ధ నేరాలు,

వివరాలు 2లో..

## హైకోర్టులో బీఆర్ఎస్‌కు భారీ ఊరట... పాలమూరు ధర్నాకు అనుమతి



- ఈ నెల 25న తలపెట్టిన మహా ధర్నాకు హైకోర్టు అనుమతి
- వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతించిన హైకోర్టు
- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన, రైతు ధర్నా చేపట్టాలని బీఆర్ఎస్ నిర్ణయం

వివరాలు 2లో..

# విద్యార్థులపై ప్రయోగాలు వద్దు

- ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిసిన ప్రపంచ బ్యాంకు బృందం
- విద్యావ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించుకుంటున్నామన్న లోకేశ్
- విద్యార్థుల సామర్థ్యాలకు తగినట్టుగా సిలబస్, బోధన
- ఉపాధ్యాయుల బదిలీల కోసం యాప్ తీసుకువస్తున్నామని వెల్లడి

విద్యార్థులపై ప్రయోగాలు చేయకుండా, ప్రయోజకులుగా తీర్చిదిద్దేలా విద్యావ్యవస్థలో సంస్కరణలు ఉండాలని విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో లోకేశ్ ఇవాళ తన చాంబర్‌లో సమావేశమయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను కేంద్రంగా చేసుకుని విద్యావ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించి సత్ఫలితాలు సాధించే ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, తదనుగుణంగా

వివరాలు 2లో..



## తిరుమలను ప్రణాళికాబద్ధమైన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం



- టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ప్రెస్ మీట్
- తిరుమలలో పటిష్ట మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు
- ప్రత్యేక విజన్ డాక్యుమెంట్ తయారుచేస్తున్నామన్న శ్యామలరావు

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు... బీజేపీ నేత వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు



- ఎన్నికల ప్రచారంలో రిజర్వేషన్లు ఎత్తేస్తారని ప్రచారం చేశారని పిటిషన్
- పరువు నష్టం కేసు వేసిన బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు
- వెంకటేశ్వర్లు వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు

వివరాలు 2లో..

## ఇక సెలవు... జీవితంలో రాజకీయాల జోలికి వెళ్లను

- హైదరాబాదులో పోసాని ప్రెస్ మీట్
- కేసుల కారణంగా ఈ నిర్ణయం తీసుకోలేదని వెల్లడి
- వయసుతో తేడా లేకుండా అసభ్యంగా దూషిస్తున్నారని ఆవేదన
- మంచి నేతలను ఎప్పుడూ విమర్శించలేదని స్పష్టీకరణ



ఎన్నికల్లో ఓటమి అనంతరం... వైసీపీ నాయకులకు, ఆ పార్టీ మద్దతుదారులకు ఎదురుగాలి వీస్తోంది. ముఖ్యంగా వారిని పోలీసు కేసులు వెంటాడుతున్నాయి.

వివరాలు 2లో..

## గౌతమ్ అదానీపై రూ.2,236 కోట్ల లంచం ఆరోపణలు..

### అమెరికాలో కేసు, అరెస్ట్ వారెంట్ జారీ!

- 2 బిలియన్ డాలర్ల లాభం పొందే కాంట్రాక్టులు దక్కించుకునేందుకు లంచానికి అంగీకరించినట్టు అభియోగాలు
- భారత ప్రభుత్వ అధికారులకు సుమారు రూ.2,236 లంచం చెల్లింపునకు సిద్ధమయ్యారని అభియోగాలు
- అరెస్ట్ వారెంట్ జారీ చేసినట్టు కథనాలు

సంచలన పరిణా మం చోటుచేసు కుంది. భారతీయ వ్యాపార దిగ్గజం, అదానీ గ్రూప్ అధినేత, ప్రపంచ సంపన్ను ల్లో ఒకరైన గౌతమ్ అదానీపై అమెరికాలో నేరాభియోగాలు నమోదయ్యాయి. 20 ఏళ్లలో ఏకంగా 2 బిలియన్ డాలర్ల భారీ లాభం పొందే

వివరాలు 2లో..





## నోటిఫికేషన్ ఇవ్వకుండానే ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారం

- బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన పరీక్షల్లో కానిస్టేబుల్స్ ఎంపికైనట్లు వెల్లడి
- తొమ్మిది నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరబోతున్నారన్న హరీశ్ రావు
- వారినీ రేవంత్ రెడ్డి తన ఖాతాలో వేసుకుంటారేమోనని చురక

వివరాలు 2లో..

## గౌతమ్ అదానీపై రూ.2,236 కోట్ల లంచం ఆరోపణలు..
# అమెరికాలో కేసు, అరెస్ట్ వారెంట్ జారీ!

- మొదటి పేజీ తరువాయి

కాంట్రాక్టులను దక్కించుకునేందుకుగానూ భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.2,236 కోట్లు) లంచం చెల్లించడానికి అంగీకరించారని, ఈ మేరకు న్యూయార్క్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయని అమెరికా ప్రాసిక్యూటర్లు తెలిపారు.లంచం, మోసపూరిత కుట్ర కింద అభియోగాలు దాఖలయ్యాయని తెలిపారు. గౌతమ్ అదానీ, మేనల్లుడు సాగర్ అదానీతో పాటు మరో ఏడుగురు వ్యక్తులను నిందితులుగా చేర్చినట్టు ప్రాసిక్యూటర్లు వెల్లడించారు. గౌతమ్ అదానీ, సాగర్ అదానీలకు అరెస్ట్ వారెంట్స్ జారీ అయ్యాయని అధికారులు చెప్పారు. భారతదేశంలో అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనేది కూడా లంచం ఇచ్చేందుకు సిద్ధమవడానికి ఒక కారణంగా ఉందని ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు.గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్‌లపై సెక్యూరిటీ ఫ్రాడ్, సెక్యూరిటీ ఫ్రాడ్ కుట్ర, వైర్ ఫ్రాడ్ కుట్ర అభియోగాలు నమోదయాయి. అంతేకాదు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సివిల్ కేసులో గౌతమ్, సాగర్ అదానీలపై అభియోగాలు మోపినట్టు తెలిపారు.అదానీలు, అదానీ గ్రీన్ ఎనర్జీకి చెందిన మరో ఎగ్జిక్యూటివ్, మాజీ సీఈవో వినీత్ జైన్ తమ అవినీతిని దాచిపెట్టి రుణదాతలు, ఇన్వెస్టర్ల నుంచి ఏకంగా 3 బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. గౌతమ్ అదానీని 'న్యూమెరో యునో', 'బిగ్ మ్యాన్' అనే కోడ్ పేర్లతో కుట్రదారులు అదానీ పేరుని ప్రైవేట్‌గా ప్రస్తావించారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. ఇక లంచాలకు సంబంధించిన వివరాలను ట్రాక్ చేయడానికి సాగర్ అదానీ తన సెల్‌ఫోన్ ఉపయోగించారని అభియోగాల్లో పేర్కొన్నారు.కాగా అమెరికాలో నమోదయిన ఈ అభియోగాలపై అదానీ గ్రూప్ ఇప్పటివరకు స్పందించలేదు. ఈ పరిణామంపై వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా ఇంకా స్పందించలేదు. నిందితుల తరఫు న్యాయవాదులు ఎవరనేది కూడా ఇంకా తెలియరాలేదు.

# తిరుమలను ప్రణాళికాబద్ధమైన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

తిరుమలను పక్కా ప్రణాళికతో మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో జె. శ్యామలరావు తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతిలోని పరిపాలన భవనం మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధార్మిక కేంద్రం తిరుమలలో మరింత పటిష్ట మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈవో తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విజన్ డాక్యుమెంట్ తయారుచేసి, అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.తిరుమలలో పాదచారులకు సౌకర్యంగా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు స్మార్ట్ పార్కింగ్ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పాత కాటేజీల పునర్నిర్మాణం, బాలాజీ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ కూడా ప్రాధాన్యతా అంశాలుగా ఉన్నాయని వెల్లడించారు.రాబోయే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలను రూపొందించేందుకు విశ్లేషణాత్మకమైన డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తామన్నారు. టౌన్ ప్లానింగ్ నిపుణుడైన ఒక రిటైర్డ్ అధికారిని సలహాదారుగా నియమించినట్లు చెప్పారు.
తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు కాటేజీలకు ప్రత్యేకంగా 150 పేర్లు పెట్టినట్లు తెలిపారు. కాటేజీ దాతలు తమకు నచ్చిన పేర్లను ఎంపిక చేసుకునేలా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుందని వివరించారు.తిరుమలలో పేరుకుపోయిన వ్యర్థాలను వచ్చే రెండు, మూడు నెలల్లో పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. తిరుమల ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో నిండిన ప్రదేశంగా నిలవడమే టీటీడీ ప్రధాన లక్ష్యమని ఈవో స్పష్టం చేశారు. "తిరుమలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే మా ప్రధాన కర్తవ్యం" అని ఈవో శ్యామలరావు తెలిపారు.

# నోటిఫికేషన్ ఇవ్వకుండానే ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారం

నోటిఫికేషన్లు ఇవ్వకుండానే 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గోబెల్స్ ప్రచారం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు తొమ్మిది నెలలు శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరబోతున్న 8,047 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను కూడా తన ఖాతాలో వేసుకుంటాడేమోనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన పోలీసు పరీక్షల్లో ఎంపికై, ఉద్యోగాలు పొంది తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకొని, 8,047 మంది పోలీస్ కానిస్టేబుళ్లు విధుల్లో చేరబోతున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఆ కానిస్టేబుళ్లకు హరీశ్ రావు శుభాకాంక్షలు చెప్పారు.నీతి, నిజాయతీలతో వ్యవహరిస్తూ, శాంతిభద్రతలు కాపాడడంలో నిమగ్నం కావాలని, ఉద్యోగ నిర్వహణలో రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

# ఇక సెలవు... జీవితంలో రాజకీయాల జోలికి వెళ్లను

- మొదటి పేజీ తరువాయి

అలాంటి కేసుల సెగ ఎదుర్కొంటున్న వారిలో సినీ నటుడు పోసాని కృష్ణ మురళి కూడా ఉన్నారు.
గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పోసాని... పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేశ్ తదితరులపై తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా... పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా ఆయనపై సీఐడీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, పోసాని కృష్ణమురళి సంచలన నిర్ణయం ప్రకటించారు. ఇక జీవితంలో రాజకీయాల గురించి మాట్లాడనని, ఇటీవల టీవీలో డింగ్ డాంగ్ పేరిట ఓ రాజకీయ షో చేస్తున్నానని, ఇకపై ఆ ప్రోగ్రామ్ కు కూడా వెళ్లనని ప్రతిజ్ఞ చేశారు. ఏ పార్టీని పొగడను, సపోర్ట్ చేయను అని స్పష్టం చేశారు. అయితే, తనపై కేసులు పెడుతున్నారన్న కారణంతో ఈ నిర్ణయం తీసుకోలేదని పోసాని అన్నారు. వయసుతో తేడా లేకుండా అసభ్యకరంగా దూషిస్తున్నారని వాపోయారు. తాను ఎక్కువగా పొగిడింది చంద్రబాబునే అని, ఈ విషయం ఆయనను అడిగితే చెబుతారని వెల్లడించారు.
'శ్రావణమాసం' సినిమా సమయంలో 100 అడుగుల చంద్రబాబు కటౌట్ కట్టించానని, అప్పుడు అధికారంలో లేకపోయినా ఆయనతోనే ప్రారంభోత్సవం చేయించానని పోసాని తెలిపారు. చంద్రబాబు తనను, తన కుమారులను దీవించారని వివరించారు. కానీ చంద్రబాబు తప్పులను విమర్శించడంతో సమస్య మొదలైందని అన్నారు.
తాను 1983 నుంచి రాజకీయాలు మాట్లాడుతున్నానని, ఒక పార్టీకి మద్దతిస్తూ మరో పార్టీని తిట్టడం తనకు తెలియదని పేర్కొన్నారు. తాను చంద్రబాబునే కాకుండా.... జగన్, వైఎస్సార్, ఎన్టీఆర్ అందరినీ కూడా మంచి చేస్తే పొగిడానని, తప్పు చేస్తే విమర్శించానని తెలిపారు. ఆయా నేతల చర్యలను బట్టే తన మాటలు ఉంటాయని, మంచి నాయకులను ఎప్పుడూ విమర్శించలేదని స్పష్టం చేశారు. ఏదేమైనా రాజకీయాలకు శాశ్వతంగా వీడ్కోలు పలుకుతున్నానని మీడియా ముఖంగా పోసాని ప్రకటించారు.

## ఆడబిడ్డకో న్యాయం... అదానీకో న్యాయమా?

- మొదటి పేజీ తరువాయి

వచ్చినా ప్రధాని నరేంద్రమోదీ... అదానీ వైపే ఉంటారా? అని నిలదీశారు.అఖండ భారతంలో సెలెక్టివ్ న్యాయం అందిస్తున్నారని, రాజకీయ ప్రత్యర్థులను సాక్ష్యాలు లేకుండానే అరెస్ట్ చేసి నెలల తరబడి జైల్లో ఉంచుతున్నారని, కానీ అదానీపై పదేపదే ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకోవడం లేదని ఇంగ్లీష్‌లోనూ ఆమె ట్వీట్ చేశారు. అదానీపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ఆపుతోంది ఎవరు? అని ప్రశ్నించారు.
కవిత చాలా రోజుల తర్వాత ఎక్స్ వేదికగా స్పందించారు. జైలు నుంచి బయటకు వచ్చాక ఆమె ఆగస్ట్ 29న సత్యమేవ జయతే అని ట్వీట్ చేశారు. ఆ తర్వాత తన తండ్రి కేసీఆర్‌ను కలిసిన ఫొటోను ట్వీట్ చేశారు. ఆ తర్వాత ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేయడం ఇదే మొదటిసారి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న కవిత కొన్ని నెలలు తీహార్ జైల్లో ఉన్నారు.

## విద్యార్థులపై ప్రయోగాలు వద్దు

- మొదటి పేజీ తరువాయి

పాఠ్యప్రణాళిక, బోధన ఉండేలా %యాయా% ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాలు-నైపుణ్యాలు, విద్యాశాఖ ప్రగతి, అందిస్తున్న సౌకర్యాలు వంటివన్నీ ప్రత్యేక డాష్‌బోర్డు రూపొందించి పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఫలితాలను మెరుగుపరచడం ద్వారా అడ్మిషన్లను పెంచడం లక్ష్యం అని పేర్కొన్నారు.
ఇక, ఉపాధ్యాయుల బదిలీలలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా చేసేందుకు, ఒక యాప్‌ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విద్యా విధానాలను రాష్ట్రంతో పంచుకోవాలని కోరుతూనే, ఏపీలో సత్ఫలితాలు ఇస్తున్న ఉత్తమ విధానాలు ప్రపంచబ్యాంకు ముందు ఉంచుతామని ప్రతిపాదించారు.
ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరెక్టర్ విజయ రామరాజు, సమగ్రశిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తు..

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లుకు అమోదం తెలుపనుంది. స్థానిక సంస్థల్లో పాగా వేసి రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల వరంగల్ లో జరిగిన సభలోనూ సీఎం రేవంత్ రెడ్డి ఇదే విషయాన్ని చెప్పారు. స్థానిక సంస్థల్లో పాగావేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. డిసెంబర్ చివరి వారంలో షెడ్యూల్ విడుదలవుతుందనే చర్చ సాగుతోంది.అయితే జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి సంక్రాంతి తర్వాత ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని సమాచారం. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి.. అదే రోజు రాత్రి కల్లా ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.

## డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- మొదటి పేజీ తరువాయి

భావిస్తోంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణనపై చర్చించి ఆమెదించనున్నారు. దీని ఆధారం గానే స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా, ఆసరా పింఛన్ల పెంపుపైనా అసెంబ్లీలో తీర్మానించే అవకాశం ఉంది.

**'మహా' ఫలితాల తర్వాతే కేబినెట్ విస్తరణ**

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాతే కేబినెట్ విస్తరణ ఉంటుందని సమాచారం. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కారు కొలువు దీరి ఏడాది పూర్తవుతుంది. ఆలోపే కేబినెట్ విస్తరణ జరుగుతుందని తెలుస్తోంది. ప్రస్తుతం నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేదు. ఈ జిల్లాకు చెందిన నాయకులను క్యాబినెట్ లోకి తీసుకొనే అవకాశం ఉంది.

### హైకోర్టులో బీఆర్ఎస్‌కు భారీ ఊరట...
## పాలమూరు ధర్నాకు అనుమతి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్‌కు భారీ ఊరట లభించింది. మహబూబాబాద్‌లో ఈ నెల 25న ఉదయం పది గంటలకు నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నా నిర్వహించేందుకు బీఆర్ఎస్‌కు కోర్టు అనుమతించింది.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన, రైతు ధర్నాను ఈరోజు (నేడు) చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో ఈ నెల 25న చేపట్టాలని నిర్ణయించింది. ఈ గిరిజన, రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో ప్రతిపక్షానికి అనుకూలంగా తీర్పు వచ్చింది.

### రేవంత్ రెడ్డిపై పరువు నష్టం కేసు...
### బీజేపీ నేత వాంగ్మూలం నమోదు చేసిన కోర్టు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌పై ఈరోజు నాంపల్లి హైకోర్టులో విచారణ జరిగింది. బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లను ఎత్తేస్తారని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు వెళ్లారు. సీఎంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆ పిటిషన్ లో కోరారు. ఈ నేపథ్యంలో ఈరోజు వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.
ఈ ఏడాది మే నెలలో జరిగిన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారం వల్ల తమ పార్టీకి నష్టం జరిగిందని బీజేపీ నేతలు మండిపడ్డారు.
ఈ క్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం
దావా వేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తప్పుడు ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. మే 4వ తేదీన కొత్తగూడెం సభలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు. బీజేపీ నేత పరువు నష్టం దావా నేపథ్యంలో కోర్టు రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది.

## ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై అరెస్ట్ వారెంట్

- మొదటి పేజీ తరువాయి

గాజాలో యుద్ధం పేరుతో అమానవీయంగా నేరాలకు పాల్పడినందుకు, అక్టోబర్ 2023లో పాలస్తీనా ప్రాంతంలో ఇజ్రాయెల్ తీవ్ర నేరాలకు పాల్పడినందుకు సదరు వ్యక్తులకు అరెస్ట్ వారెంట్లు జారీ చేసినట్లు అంతర్జాతీయ న్యాయస్థానం వెల్లడించింది. అంతర్జాతీయ న్యాయ స్థానం అధికార పరిధిని ఇజ్రాయెల్ ఛాలెంజ్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రీ-ట్రయల్ ఛాంబర్ రిజెక్ట్ చేసింది. ఈ సందర్భంలోనే నెతన్యాహుపై, యోవో గల్లాంట్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.ఈ సందర్భంగా ఇంటర్నేషల్ క్రిమినల్ కోర్ట్ న్యాయమూర్తులు మాట్లాడుతూ.. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం జరిగిన సమయంలో వెలుగుచూసిన యుద్ధ నేరాలకు, మానవత్వం మంటగలిసేలా జరిగిన అమానవీయ నేరాలకు నెతన్యాహు, యోవో గల్లాంట్, హమాస్ మిలిటరీ కమాండర్ మహ్మద్ డీఫ్ కారణమని వెల్లడించింది. ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీం ఖాన్ వ్యాఖ్యలను ఇజ్రాయెల్, హమాస్ ఖండించాయి. 2023 అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయెల్ ప్రాంతంపై హమాస్ మెరుపు దాడి చేసింది. ఈ ఘటనలో 1,200 మంది చనిపోయారు. ఇందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ కూడా గాజాపై దాడులు చేసింది.గాజాపై ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో భారీ జననష్టం జరిగింది. సుమారు 44 వేల మందికి పైగా గాజాలో ప్రాణాలు కోల్పోయారు. యుద్ధం పేరుతో హమాస్, ఇజ్రాయెల్ చేసిన ఈ మారణహోమంపై ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీం ఖాన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హమాస్ లీడర్లు మానవత్వానికి పాతరేసి యుద్ధ నేరాలకు పాల్పడ్డారని, హత్యలు, కొందరిని బందీలుగా చేసుకుని అత్యాచారాలు, చిత్రహింసలకు పాల్పడ్డారని ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీం ఖాన్ మండిపడ్డారు. ఇజ్రాయెల్ కూడా ప్రతీకార చర్యల పేరుతో అమాయకులైన పౌరులను పొట్టనపెట్టుకుందని ఖాన్ వ్యాఖ్యానించారు. ఈ కేసులోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇజ్రాయెల్ రక్షణ శాఖ మాజీ మంత్రి యోవో గల్లాంట్, హమాస్ మిలిటరీ కమాండర్ మహ్మద్ డీఫ్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్





**నవంబర్ 21 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలో మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక వారు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 14 పాఠశాలలు పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి, మక్కువ పెరుగుతుందని, విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని, అన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల చేగుంట. తెలంగాణ మోడల్ స్కూల్ చేగుంట, మరియు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చేగుంట, పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. మండల స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో నవంబర్ 28 తారీఖున చెకుముకిపరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రఘుపతి, నిర్వాహకులు సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్,రాజేశ్వర్,ఉపాధ్యాయులు,వెంకటేష్, మనోహర్, నరసింహారావు, నర్సింలు, రాజిరెడ్డి,గోవింద్,వివేక్, రాజా గౌడ్, శ్రీదేవి,సంధ్యారాణి,శ్రీవాణి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సులు , ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలి.

- ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య పరీక్షల సౌకర్యాలు కల్పించాలి.
- ప్రభుత్వ ప్రాథమిక ఏరియా ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి.
- ప్రవేట్ కార్పరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి.
- పేషంట్లను ప్రవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించే పీఆర్ఓ సిస్ట%శీ%ను అరికట్టాలి.
- ప్రవేట్ డయోగ్రానస్టిక్ సెంటర్ లపై ప్రభుత్వం నియంత్రణ ఉండాలి.
- టెస్టు లు మందుల పేరుతో ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్న ప్రవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి.
- పీ ఓ డబ్ల్యూ, పి వై ఎల్ భద్రాచలం డివిజన్ కమిటీలు.
- పోస్టర్ ఆవిష్కరణ.
- మునిగేలా మహేశ్వరి పి వై ఎల్ డివిజన్ అధ్యక్షురాలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 20,**
భద్రాచలం పట్టణం లో పి ఓ డబ్ల్యూ పి వై ఎల్ సంఘాల వాల్పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆస్పత్రిలో పనిచేసే ఆయాల కు కాంట్రాక్ట్ వర్కర్లకు సకాలంలో జీతాలు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సరిగా లేకపోవడం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో పేదవారు ప్రభుత్వ ఆసుపత్రి పై ఆధారపడి ఉంటారని వీరికి వైద్యం సకాలంలో అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ మరియు మందులు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ హాస్పటల్ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీ తో వైద్య సేవలు అందించాలని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ లకు, నర్సులకి రక్షణ కల్పించి. ప్రభుత్వ వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయాలని వారు అన్నారు.
ప్రవేట్ ఆసుపత్రులలో అధిక ఫీజులు వసూలు చేస్తూ ఏజెన్సీ లో ఉన్న ప్రజల్ని ఆర్థిక ఇబ్బందులు పెడుతున్న ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాల ని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ ఆస్పత్రులకు కొమ్ము కాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి లో కొంతమంది వైద్యులు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రి లోకి రిఫర్ చేస్తూ ఆర్థిక సంబంధాలు పెట్టుకొని ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైద్యుల్ని గుర్తించి వారి మీద చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ప్రవేట్ ఆసుపత్రులకు ప్రజలు వెళ్ళినప్పుడు టెస్టులు మందుల పేర్లతో ఇస్తా రాజ్యంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని. టెస్టులు ధరల చూచి ని బోర్డ్ల పై ప్రకటించాలని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రవేట్ మెడికల్ మాఫీ అని అరికట్టాలని వారి అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు.
ఈ కార్యక్రమంలో. దాసరి సాయన్న, కుమారి, ఎస్.కె మైమదా, కృష్ణవేణి, షకీరా ,శాంత, పిరుదోజి, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఆసరా పెన్షన్ అందించాలి...

- జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ప్రపంచ మత్స్య దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మత్స్యకారుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ గారికి మరియు జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్ గారికి జిల్లా గంగపుత్ర సంఘం తరఫున అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని ఈరోజు న మత్స్యకారుల సమస్యల గురించి చర్చించుకోవడం వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వచ్చిన వరదలకు ఎంతోమంది మత్స్యకారులు నష్టపోయారని వారికి ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని వారు కోరారు. మత్స్యకారులకు చేనేత కార్మికుల వలె ఆసరా పెన్షన్ అందించాలని, 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించాలని, లైఫ్ జాకెట్స్ అదేవిధంగా వారికి కావాల్సిన వలలు మరియు బోట్స్ అందించాలని కోరారు. గంగపుత్ర సంఘానికి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని వారు కోరారు. అదే విధంగా దొంగ కుల సర్టిఫికెట్లు నివారించాలని తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బెస్త సంఘం ప్రధాన కార్యదర్శి దేశబోయిన మంగారావు కోశాధికారి పెద్దపల్లి సుధాకర్ నాయకులు వంగాల వెంకట్ చేతి కృష్ణ చింతల మల్లేశం దేశ బోయిన తిరుపతయ్య మైస శంకర్ దేశ బోయిన సురేష్ బుర్ర తిరుపతమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు 'పాకాల దుర్గా ప్రసాద్' ఆర్థిక సహకారం.






**– టాయిలెట్స్ మరమ్మతులకు, విద్యుత్తు లైట్లకు రూ.60 వేలు నిధులు.**
**– కృతజ్ఞతలు తెలిపిన పాఠశాల నిర్వాహకులు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 21,** భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలకు ప్రముఖ ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ ఆర్థిక సహకారం అందజేశారు. పాఠశాలలోని టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్ లైట్లు, ఐరన్ టాప్స్, పైపులైన్లు, వాష్ రూమ్ క్లీనింగ్ తదితర పనులకు గాను రూ. 60,000 నగదును ఇన్చార్జి ప్రిన్సిపాల్ సరోజినీ కి అందజేశారు. ఇటీవల పాఠశాలలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన దృష్టికి... గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఇన్చార్జి ప్రిన్సిపల్, స్టాఫ్ టాయిలెట్స్ మరమ్మత్తులకు సంబంధించిన సమస్యను చెప్పగానే వెంటనే స్పందించిన ఆయన తన ఆర్థిక సహకారాన్ని అందజేయడం గమనార్హం.
ఇటీవల భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలకు రూ. 43,000 విలువ చేసే సౌండ్ సిస్టం కూడా పాకాల దుర్గా ప్రసాద్ అందజేసిన విషయం విధితమే.
గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, స్టాఫ్ పాకాల దుర్గా ప్రసాద్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ భద్రాచల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం.

- భద్రాచల నియోజకవర్గ లో 10 వేలు సభ్యత్వాల చేరువలో బిజెపి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,** భారతీయ జనతా పార్టీ భద్రాచల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ నివాసము నందు జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ మాట్లాడుతూ గత 80 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత కార్యక్రమం జరుగుచున్నది అందులో భాగంగా భద్రాచల నియోజకవర్గ నందు 10,000 సభ్యత్వాల కు చేరువలో ఉన్నామని అన్నారు. సభ్యత్వం తీసుకున్న వారందరూ కు ధన్యవాదాలు తెలుపుతూ. పట్టణంలోని సభ్యత్వాల కు కృషి చేసిన పట్టణ నాయకుల కు ధన్యవాదాలు. పట్టణంలో 41 పోలింగ్ బూతులు కు 9 శక్తి కేంద్ర ఇన్చార్జిల ను నియమించారు. పట్టణ అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్రావు, మొదటి క్రియాశీల సభ్యత్వము రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజ ధర్మాకి ఇవ్వటం జరిగినది. పట్టణము లో 100 సభ్యత్వాలు చేసిన వారు క్రియాశీల సభ్యత్వము పట్టణ కమిటీ ద్వారా తీసుకోవాలని సూచించినారు. మహిళలు 50 సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యత్వము తీసుకోగలరు . ఎస్టి, ఎస్సి మహిళలు 25 సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి మునిశెట్టి నిఖిల్, ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సుంకర మోహన్ కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ అభ్యర్థులకు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ లు నిర్వహణ...




జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -21:** గ్రూప్ -2 పరీక్షల్లో పాల్గొనే మైనారిటీ (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్శి, బౌద్ధులు) అభ్యర్థులకు డిసెంబర్ 2, 3, 9, 10 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆద్వర్యంలో రెండు ఉచిత ఆఫ్ లైన్ మాక్ టెస్ట్ లను ఖమ్మంలో నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
అర్హత, ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 29 లోగా కలెక్టరేట్ లోని రెండవ అంతస్తు ఎస్ -29లో గల మైనారిటీ కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9704003002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆత్మకూర్ నుండి సిద్దాపురం ఇరుకుగా ఉన్న రహదారి




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు నుండి సిద్దాపురం వెళ్లే దారి రోడ్డు ఇరువైపులా వెడల్పు లేకపోవడం వలన బోరు లారీ ఆర్టీసీ బస్సు రహదారి ఇరుకుగా ఉండటం వలన సిద్దాపురం నుండి వచ్చే వాహనాలకు ఆత్మకూర్ నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ జామ్ జరిగింది ఇదేవిధంగా ఎన్నోసార్లు జరిగినందువలన ప్రయాణికులు ఇబ్బందిగా ఉన్న రోడ్డు మార్గాన్ని వెడల్పుగా చేయాలని ప్రయాణికులకు అంతరాయం జరగకుండా చూడాలని ఆర్ ఎం బి ఆఫీసర్లు పట్టించుకోని ప్రజాప్రతినిధులు పట్టించుకోని రోడ్డుకు వెడల్పు కార్యక్రమం చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

## డిగ్రీ బాలుర వసత గృహమును ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి వి. శివ నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,** భద్రాచలం సుభాష్ నగర్ కాలనీ లో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్మెట్రిక్ డిగ్రీ గిరిజన బాలుర వసతి గృహము-ఏ ని భద్రాచలం జుడీషియల్ మొదటి శ్రేణి న్యాయ మూర్తి తనిఖీ చేసినారు ఇతనికి స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నిర్వహించాలని తెలిపినారు హాస్టల్ బాలురని అక్కడ వసతులు అనగా డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, రూము ల్లో లైట్లు, ఫ్యాన్స్ మెనూ ప్రకారం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. ఎంత భోజనం కూరలు పరిసరాల శుభ్రత మొదలగు వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న విద్యార్థులు సంబంధిత అధికారుల కు తెలియజేసి నెరవేర్చుకునే హక్కు విద్యార్థులకు ఉందని సూచించారు. తమ హక్కులను తెలుసుకొని ఉపయోగించు కోవాలని వివరించారు. ఇలా ప్రతినెల వసతి గృహాలను తనిఖీ చేసి అస్తవ్యస్తంగా ఉన్న వస్తు గృహాల సిబ్బంది పై చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ సంజీవరావు జడ్జి శివ నాయక్ తో పాటు ఉన్నారు.

# పౌష్టికాహారం ప్రతి పౌరుడి హక్కు....

- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి
- విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం హెడ్ మాస్టర్ ల బాధ్యత
- కోడిగ్రుడ్ల కాంట్రాక్టర్ కు మెమో జారీచేసి తీసుకున్న చర్యలపై 15 రోజులలో నివేదిక సమర్పించాలి
- జిల్లాలో ఫుడ్ సెక్యూరిటీ అధికారుల తనిఖీలు ముమ్మరం చేయాలి
- ఆహార భద్రత చట్టం హక్కు భంగం కలిగితే జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేయాలి
- ఆహార భద్రత చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఫుడ్ కమీషన్ సభ్యులు




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -21:** దేశంలో ప్రతి పౌరుడు పౌష్టికాహారం స్వీకరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఆహార భద్రత చట్టాన్ని మనందరం పక్కాగా అమలు చేయాల్సి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి లు అన్నారు.

గురువారం ఫుడ్ కమీషన్ సభ్యులు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆహార భద్రత చట్టం అమలుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఖమ్మం జిల్లాలో ఆహార భద్రత చట్టం అమలుకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చేపట్టిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న న్యూట్రీ గార్డెన్ మొదలగు వివరాలను అధికారులు, కమీషన్ సభ్యులకు వివరించారు.

విద్య, పౌర సరఫరాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఫుడ్ సెక్యూరిటీ, ఎస్సి అభివృద్ధి, గిరిజన, బీసీ, అల్ప సంఖ్య వర్గాల సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో నిర్వహించే కార్యక్రమాలను కమీషన్ సభ్యులకు వివరించారు.

ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల శారీరక అభివృద్ధికి అవసరమైన పోషకాలను పరిగణలోకి తీసుకుంటూ నిపుణులు మధ్యాహ్న భోజనం మెనూ తయారు చేయడం జరిగిందని అన్నారు. శనివారం మెనూ ప్రకారం వెజిటబుల్ బిర్యాని రావడం లేదని, వారానికి రెండు కోడిగ్రుడ్లు మాత్రమే వస్తున్నాయని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని అన్నారు.

పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల హెడ్ మాస్టర్ లపై ఉందని కమీషన్ సభ్యులు స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కులాల వారీగా అటెండెన్స్ స్వీకరణ గమనించామని, జిల్లా వ్యాప్తంగా ఏ పాఠశాలలో ఇటువంటి అంశాలు పునరావృతం కాకుండా చూడాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు.

ప్రస్తుత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కమీషన్ సభ్యులు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పిల్లల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం అవసరమైన మేర ఉండే విధంగా చూడాలని అన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలకు తక్కువ సైజు కోడిగ్రుడ్ల సరఫరా చేసే కాంట్రాక్టులకు మెమో జారీ చేసి, తీసుకున్న చర్యలపై 15 రోజులలో నివేదిక సమర్పించాలని కమీషన్ సభ్యులు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ మెరుగుపర్చాలని అన్నారు.

చౌక ధరల దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతతో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఐరీష్, థంబ్ సమస్యలు ఉన్నవారికి ఓ.టీ.పీ. ద్వారా బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.

జిల్లాలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ బాగుందని ప్రశంసించారు. కొణిజర్ల మండలం సీతాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణి స్త్రీలకు పాలు ఇంటికి ఇస్తున్నారని సమాచారం వచ్చిందని, వీటిని పరిశీలించాలని, ఇంటికి పాలు ఇవ్వవద్దని అన్నారు. అర్బన్ పరిధిలో పాల, మురుకుల సరఫరా ఇండెంట్ అనుగుణంగా లేదని, దీనిని సరి చేసుకొని నివేదిక అందించాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు.

అంగన్వాడి కార్యకర్త, ఆశా వర్కర్లు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో జన్మించే పిల్లలు ఆరోగ్యంగా పుట్టడం చాలా సంతోషకరమని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.జిల్లాలోని హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు హొటల్స్ లను ఫుడ్ సెక్యూరిటీ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ నివేదికలు అందించాలని అన్నారు. ఫుడ్ సెక్యూరిటీ అధికారుల తనిఖీలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు పాత్రికేయులకు జిల్లా పౌరసంబంధాల అధికారి ద్వారా అందజేయాలని, ఫుడ్ పాయిజనింగ్ ఎక్కడ జరగకుండా చూడాలని కమీషన్ సభ్యులు సూచించారు.

గిరిజన సంక్షేమ విద్యాలయాలను సంబంధిత అధికారి తనిఖీ చేసి నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందే విధంగా చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని, విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి 15 రోజులలో రిపోర్ట్ అందజేయాలని సూచించారు. ప్రతి విద్యా సంస్థలో ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు.

అధికారిక లెక్కల ప్రకారం దేశంలో 56% ప్రజలు రక్తహీనతతో బాధపడుతున్నారని, దీనిపై వివిధ సంఘాలు పోరాటం చేయడంతో పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేసి అధ్యయనం అనంతరం ఆహార భద్రత చట్టాన్ని రూపొందించిందని అన్నారు. ప్రతి పౌరుడికి పౌష్టికాహారం హక్కుగా రాజ్యాంగపరంగా అందిస్తూ ఆహార భద్రత చట్టం కల్పించిందని అన్నారు.

గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. ఆహారంతో పాటు వైద్య సదుపాయాలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ఏర్పాటు ఆహార భద్రత చట్టం ద్వారా వచ్చాయని తెలిపారు. పిల్లల బరువు, ఎత్తు పరిశీలన, పిల్లలకు బాలా మృతం సరఫరా, పాఠశాలలో మధ్యాహ్న భోజనం హక్కుగా ఉందని అన్నారు.

ఆహార భద్రత చట్టం భంగం కలిగితే లబ్దిదారులు ఫిర్యాదు చేస్తే 25 శాతం ఫైన్ తో చెల్లించాల్సి ఉంటుంది, హక్కుల భగ్నం కలిగితే జిల్లా స్థాయిలో పి.డి., డి.ఆర్.డి.ఓకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆహార భద్రత చట్టంపై విరివిగా ప్రచారం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, టి.జి.సి.ఎస్.సి. జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, మండల విద్యా శాఖాధికారులు, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లగచర్లలో రైతులపై నిర్బంధాన్ని వెంటనే ఆపాలి

- రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ గిరిజన సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, కెవిపిఎస్ ,ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఖమ్మం లోని అంబేద్కర్ సెంటర్లో వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం రైతులపై నిర్బంధం ప్రయోగించి భూములను సేకరించటం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ బుధవారం నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో పై సంఘాల నాయకులు బొంతు రాంబాబు ,మాచర్ల భారతి, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, గార్లు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం అమలు చేయకుండా బలవంతంగా లఘుచర్లలో ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేయడం సరికాదని రాజ్యాంగ చట్టాలని ఉల్లంఘించి రేవంత్ రెడ్డి అఖిలపక్షం అభిప్రాయాలు తీసుకోకుండా గిరిజనుల ,పేదల భూములను లాక్కోవడం అన్యాయమని వారన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మాసిటీని వ్యతిరేకించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు లగచైర్లలో భూసేకరణ జరపడం అన్యాయం అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో ఫార్మసిటీ కోసం 15 వేల ఎకరాల భూములు సేకరించిరన్నారు .దాని రద్దు చేయకుండా ఫోర్త్ సిటీ పేరుతో లాగచర్లలో రైతుల నుంచి బలవంతంగా భూమి తీసుకోవడం తగదని వారన్నారు విదేశీ కంపెనీల ద్వారా ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని చెప్పడం అంటే విదేశీ కంపెనీలకు భూములు అప్పగించటమేనని వారన్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు తమ భూములను తీసుకుంటే జీవనోపాధి కోల్పోతామన్న ఆవేదనతో ఉన్న రైతులను నిర్బంధాలు తో ఆయా గ్రామాల్ని జైలుగా మార్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిర్బంధాలు విధించిన వాళ్లు రాజకీయంగా ఏమయ్యారో గుర్తు పెట్టుకోవాలని వారు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ సభలు జరపాలని 2013 చట్టం ప్రకారమే 80 శాతం గ్రామ సభలో ఆమోదిస్తేనే భూములు సేకరించాలని లగచర్లలో రైతుల మీద పెట్టిన కేసులను తక్షణం రద్దు చేయాలని లఘుచర్లలో ప్రశాంత వాతావరణంలో కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పై సంఘాల నాయకులు మాది నేని రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, ఎస్.కె హిమాం వరప్రసాద్ మెరుగు రమణ మెహ్రూని స బేగం అమరావతి అజిత బిబి సునీత పి రమ్య భూక్య శీను గన్య, కృష్ణ, పాపారావు, బస్కినాయక్, బాణాల శీను, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి)లో గురువారం ను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆదేశాల మేరకు అమ్మ వారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించ బడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించ బడినవి. అదేవిధంగా కార్తీక మాసమును పురస్కరించుకొని దేవస్థానంలో గల శివలింగమునకు ఉదయం "మహన్యాస పూర్వక రుద్రాభిషేకం" దేవస్థాన వేదపండితులు, అర్చకులచే నిర్వహించ బడినది. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం, హరతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించ బడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లను మరమ్మతులు చేయండి.

- ప్రజల ప్రాణాలను కాపాడండి.
- మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,** భద్రాచల పట్టణం లో రోడ్ల పై గుంతలు ఏర్పడి ప్రజల ప్రమాదాల కు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్నందున రోడ్లను మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాల ను కాపాడండి అంటూ సంబంధిత అధికారులను జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ వేడుకున్నారు .గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణా అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల పట్టణం లో రోడ్లన్నీ గుంతల మయంగా ఏర్పడి భద్రాచలం కు వచ్చే లక్షలాది మంది యాత్రికులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని దేవుడు దర్శనానికి వచ్చే పరిస్థితి ఏర్పడిందని ,అదేవిధంగా స్థానిక ప్రజలు కూడా అనే ఇబ్బందులకు గురవుతున్నారు కావున సంబంధించిన అధికారులు సత్వరమే స్పందించి రోడ్లను మరమ్మతులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ అధికారులను వేడుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సినిగిరి చిట్టిబాబు ,సిద్ది దేవయ్య ,సెనగ అర్జున్ ,అశోక్ ,రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్







- సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలి
- మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్-21:** సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలని మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణను పూర్తి చేసుకున్న 263 ఏఆర్, సివిల్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) గురువారం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన మల్టీ జోన్ -1 ఐజీపీ ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో వివక్ష చూపమని, తమ సేవలతో దేశ ప్రతిష్ట పెంచుతామని శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ, సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈరోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన బాధ్యతలు సక్రమంగా సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులు, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో బాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాలా ముఖ్యమైనదని అన్నారు. అదేవిధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి, నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారని అన్నారు.

పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని, ఈ తొమ్మిది నెలల శిక్షణ కాలంలో నేర్చుకున్న కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.

తొమ్మిది నెలల శిక్షణలో పోలీసు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వ వికాసం, లా అండ్ ఆర్డర్, ఇంటెలిజెన్స్, అంతర్గత భద్రత, క్రిమినల్ చట్టం ఐ బిఎన్ఎస్ %ꣳ% బిఎస్ఏ, క్రిమినల్ లా %××%, బిఎన్ఎస్ఎస్ %ꣳ% ఎస్ఎల్ఎల్, నేరం, విచారణ, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్, అదేవిధంగా అవుట్‌డోర్స్ ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్, మాబ్ ఆపరేషన్‌లు, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్ %ꣳ% ట్రాఫిక్ డ్రిల్, ఫస్ట్ ఎయిడ్, డ్రిల్, ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 21న ప్రారంభమైన 8 వ బ్యాచ్‌లో రాచకొండ చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు -92, రామగుండం, వికారాబాద్ చెందిన సివిల్ కానిస్టేబుళ్లు- 171 శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరడానికి సిద్ధమయ్యారన్నారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు జ్ఞాపికలు అందజేశారు.

జ్ఞాపికలు అందుకున్న ట్రైనీ కానిస్టేబుళ్లు వీరే..

రాచకొండ కు చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు పి. రఘు, కె. కిశోర్, రామగుండం కు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు జి. ప్రశాంత్, యం. నవీన్ కుమార్, డి. ప్రదీప్, బెస్ట్ అల్ రౌండర్ హరిష్ లు వున్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా %ꣳ% ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రఘు, రహెమాన్, రవి, శ్రీనివాసులు, సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, డా. జీతేందర్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# జిఎం (ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్ కి ఆత్మీయ సత్కారం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,
సింగరేణి కాలరీస్ జిఎం (ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్ తమ మణుగూరు ఏరియా పర్యటనలో భాగంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ని మర్యాద పూర్వకంగా వారి ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా జిఎం (ఎడ్యుకేషన్) గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారిగా మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా జిఎం (ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్ కి ఆత్మీయ సత్కరించారు.
అనంతరం తమ అధికారిక పర్యటనలో భాగంగా జిఎం (ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్ పి. వి కాలనీ సింగరేణి ఉన్నత పాఠశాల నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించి ప్రతి తరగతి గదిని పరిశీలించిన పిదప పాఠశాల అధ్యాపక బృందంతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కు ధీటుగా సింగరేణి పాఠశాల ఉన్నత ప్రమాణాల తో కూడిన విద్యని అందించడం లో ఎప్పుడు అగ్రభాగం లో నిలువాలి. సింగరేణి యాజమాన్యం సింగరేణి పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనుకాడకుండా అన్నీ రకాల సహాయ సహకారాలు అందిస్తుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల కు వారికి అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేస్తూ నూరు శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాదించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ డిజిఎం (ఐ ఈ డి) కే వెంకట్ రావు , డిజిఎం (పర్చేస్) శ్రీనివాస మూర్తి, డిజిఎం (క్వాలిటీ) వెంగళ రావు , డిజిఎం (ఫైనాన్స్) ఎం అనురాధా , పర్యావరణ అధికారి జె శ్రీనివాస్ రావు, సీనియర్ సర్వే అధికారి శైలేంద్ర కుమార్ , సీనియర్ ఐటి ప్రోగ్రామ్మర్ సాయిల సురేశ్ , సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కల్యాణి , ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను పెంచుకోవాలి.

- జిఎం(ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,
సింగరేణి కాలరీస్ జిఎం (ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్ తమ మణుగూరు ఏరియా పర్యటనలో వైజ్ఞానిక యాత్రలో భాగంగా పివి కాలనీ సింగరేణి పాఠశాలలో 9వ మరియు 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులతో కలిసి శివ లింగాపురం పరిధిలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 30 ఎం డబ్ల్యూ సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు.సోలార్ ప్లాంట్ నిర్మాణం యొక్క ఆవశ్యకత మరియు ప్లాంట్ పని తీరును విద్యార్థులకు తెలియజేస్తూ మన సింగరేణి సంస్థ పొదుపు చర్యల్లో భాగంగా ఖాళీ ప్రదేశాలలో సోలార్ ప్లాంట్లు ఏర్పాట్లు చేస్తూ విద్యుత్ ఖర్చులను చాలా వరకు తగ్గించుకోవడం జరుగుతుంది. సంస్థ పురోభివృద్ధికి మనం నెల కొల్పుకున్న సోలార్ పవర్ ప్లాంట్లు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. మన సంస్థ ద్వారా చెల్లించే విద్యుత్ బిల్లుల లో కోట్లాది రూపాయిల ఆదా కూడా జరుగుతుంది. భవిష్యత్తులో మన దేశమే కాదు ప్రపంచం మొత్తం శాస్త్ర సాంకేతిక రంగాల వల్లే పురోగతి సాధించనున్నాయి కాబట్టి విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలు చేసేందుకుగాను సృజనాత్మకతను పెంచుకోవలసి నదిగా సూచించారు. అనంతరం విజయ్ పాల్, ఏక్సి క్యూటివ్ ఎంజినీర్, 30 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్ సోలార్ ప్లాంట్ నిర్మాణము, ఉత్పత్తి ప్రక్రియ, విద్యుత్ సరఫర గురించి ప్రాక్టికల్ గా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కల్యాణి , సైట్ ఇంజినీర్ ఫెరోజ్, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ బాబు, ఇతర అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐపార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగరవేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్



సి కే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 21,అశ్వాపురం బుధవారం రాత్రి అమేర్ద గ్రామపంచాయతీ ఇరుగు శ్రీకాంత్ అధ్యక్షత సిపిఐ శాఖ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సిపిఐ మండల కార్యదర్శి,అనంతనేని సురేష్ మాట్లాడుతూ..పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా గ్రామాల్లో సిపిఐ పార్టీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని దీనికోసం పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా పనిచేస్తుందని అందుకోసం పార్టీని ఆదరించాలని వారు పిలుపునిచ్చారు. యువత ముందుకు రావాలని పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలని దీని కోసం పెద్ద ఎత్తున గ్రామాల్లో కదలిక తీసుకురావాలని, యువత రాజకీయాలకు వచ్చినప్పుడే పార్టీ బలంగా ఉంటుందని పిలుపునిచ్చారు. అనంతరం శాఖ సమావేశంలో 11 మందితో సిపిఐ పార్టీ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో
సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి, మేలపూర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కనపల్లి నాగేంద్రబాబు, తోట వెంకట నరసయ్య, సిపిఐ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలి .....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మం ఎంబీ గార్డెన్స్ లో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -21:చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం కలెక్టర్, ఖమ్మం ఎంబీ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేడు ప్రపంచ మత్స్యకార దినోత్సవం జరుపుకుంటున్నా మని, వ్యవసాయ ఉత్పత్తుల కంటే ఎక్కువగా మత్స్యకారులు అందించే చేపలు ఆరోగ్యానికి చాలా మంచివని అన్నారు. దేశం ఎదిగే కొద్దీ ప్రజల అవసరాలు కూడా పెరుగుతున్నాయని, పౌష్టిక ఆహారంలో అతి కీలకమైనవి చేపలని, ఇది సైన్స్ నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు.
ఆర్థికంగా కూడా చిన్న ప్రాంతంలో మంచి అభివృద్ధి మత్స్యకార రంగంలో లభిస్తుందని అన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పొలాలలో ఫిష్ పాండ్ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అడవులు తగ్గడం, వ్యవసాయంలో అధికంగా రసాయనాలు, ఎరువులు వాడకం వల్ల పర్యావరణంలో మార్పులు వస్తున్నాయని శాస్త్రవేత్తల అధ్యయనం చెబుతుందని, మత్స్యకారుల వల్ల ఇటువంటి ప్రమాదం ఉండదని అన్నారు.
వైరా రిజర్వాయర్ పర్యటన సందర్భంగా మత్స్య కారులతో గడిపినప్పుడు వారిలో సంకల్పం, ధైర్యం కనిపించిందని, ఇది చాలా శ్రమతో కూడుకున్న పని అని, దీని వల్ల సమాజంలో అనేక మందికి ఆరోగ్యం, పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. చేపల ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు.
మన చేపలకు మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి సారించాలని, చేపలకు ఎక్కడ డిమాండ్ ఉంటుంది, ఎక్కడ విక్రయిస్తే అధిక లాభాలు ఉంటాయనే వాటిని పరిశీలించాలని అన్నారు. మత్స్యకార సంఘాలలో సభ్యత్వ నమోదు, కుంటలు, చెరువులలో వాటాలపై ఎంత దృష్టి సారిస్తామో, లాభం పొందడంపై అంతే దృష్టి సారించాలని అన్నారు.
మత్స్యకార సంఘాలు డిమాండ్ ఉన్న చోట్ల చేపల విక్రయానికి చర్యలు చేపడితే ప్రస్తుతం వచ్చే లాభం కంటే అధికంగా వచ్చే అవకాశాలు ఉందని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు, జిల్లా అధికారి, మనమంతా సమన్వయంతో పని చేస్తూ మార్కెటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, మత్స్యకార సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు అండగా సంయుక్త కిసాన్ మోర్చా.



- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ను ఆపాలి.
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల అమలు చేయాలి.
- 26న కలెక్టరేట్ల ముట్టడిల విజయవంతం చెయ్యాలి.
- కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,కొత్తగూడెంలోని స్థానిక శేషగిరి భవన్ నందు గురువారం నాడు సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల జాయింట్ ప్లాట్ ఫామ్ గా ఏర్పడి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల రైతు నాయకులు మాట్లాడుతూ. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నా యని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డుల ను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ లతో బానిసత్వం లోకి నెట్టబడ్డారని చెప్పారు. ఆహారము ఆరోగ్యము విద్య ఉపాధి ఉద్యోగం వంటి ప్రధాన హక్కులను కేంద్ర ప్రభుత్వం తమ జాబితా నుంచే తొలగించిందని అన్నారు. 13 నెలల పాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమం ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించు కోవడం జరిగిందన్నారు. ఈనెల 23 న కొత్తగూడెం పట్టణంలో బైకు ర్యాలీ, 26 న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య రైతు సంఘాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, బి ప్రసాద్ యాకూబ్ షా వలి సారంగపాణి రామ్ సింగ్ వీరన్న మల్లికార్జున్, ఊక్లా, రామ్మూర్తి నాయుని రాజు కల్లూరి కిషోర్ దుబ్బాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సర్వే వివరాలు పకడ్బందీగా ఆన్లైన్ చేయాలి...

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 21, జిల్లాలో ఈ నెల 9 నుంచి చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో స్వీకరించిన కుటుంబాల వివరాలను అత్యంత పకడ్బందీగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం లో కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై తగు సూచనలు చేశారు. జిల్లాలో సర్వే విజయవంతంగా జరుగుతుందని, అదే తరహాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్లైన్ లో ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసేందుకు చర్యలు చేపట్టబోతున్నామని చెప్పారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. కుటుంబాల వివరాలు అంశాల వారీగా ప్రత్యేక ఫార్మేట్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అంశాల వారీగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్ లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్ల పై ఉందని అన్నారు. ఒక్కొక్క ఆపరేటర్ కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్ లో వారి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. వివరాలను ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు....

# ఎంఎల్ఏ రాందాస్ నాయక్ సోదరుడు వాల్యా నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు, సర్పంచ్ ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మాలోత్ బలరాం తండ్రి, మాలోత్ వాల్యా నాయక్ మరణించారు. లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని కోరుకొండ రామవరం లోని ఆయన స్వగృహంలో గురువారం వాల్యా నాయక్ భౌతికకాయానికి డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన అంత క్రియల్లో పాల్గొన్నారు. ఎంఎల్ఏ రాందాస్ నాయక్, బలరాం లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జునరావు, చింతలపూడి రాజశేఖర్, మండే హన్మంతరావు, మాలోత్ కోటి నాయక్, వై వెంకటేశ్వర్లు, మడిపెల్లి శ్రీనివాసులు, చిమటా నాగేశ్వరరావులి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విభాగాల్లో ప్రతిభ చాటుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం విద్యార్థులు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 21,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ( బాల శాస్త్రవేత్తలు) అన్నపురెడ్డిపల్లి లో జరిగిన సైన్స్ ఫెయిర్ లో జిల్లాలోనే గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం విద్యార్థి బి. ధోని 7 వతరగతి- 3ర్డ్ ప్రైజ్ ను ఎన్నిక కాబడ్డారు.సైన్స్ ఫెయిర్ కు విద్యార్థులను తయారు చేసినటువంటి ఉపాధ్యాయులు డి. రమాదేవి , డి. తరాబాయి , ఏ. సైదులు , లక్ష్మీనారాయణ , వారినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అమర సింగ్ , పాఠశాల సిబ్బంది అభినందించారు.అన్ని విభాగాలలో ప్రతిభను చాటుతున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం విద్యార్థులుఇటీవల జరిగిన గిరిజన రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఉట్నూర్ లో పాఠశాల నుండి టెనికాయిట్ - సీనియర్ విభాగం నుండి ఇర్ఫా సాయికిరణ్ 9 వ తరగతి అతడు సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు.టెన్నికాయిట్ జూనియర్ విభాగం నుండి వజ్జ గౌతమ్ 7 వ తరగతి అతడు సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు.రాష్ట్రస్థాయి క్రికెట్ స్టేట్ మీట్ పోటీలలో అండర్ 14 లో జరుపులా నిహాల్ నాయక్ 8 వ తరగతి రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడల్లో ఆడడం జరిగింది.వారి ప్రతిభను గుర్తించి వివిధ విభాగాల్లో ముందుకు తీసుకెళ్లే కొనసాగిస్తున్న పీడీ బి .మోతీలాల్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు రాజు, నాగేశ్వర రావు, రమాదేవి, బాలరాజు, హము, సైదులు, మోతీలాల్ ,రాంబాబు, వెంకటేశ్వర్లు , రవి కుమార్, జానకి, మంగమ్మ, లక్ష్మీనారాయణ , భద్రు, బాల, కిషోర్ సింగ్, సామ్యా తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలికి రావుల చేయూత




పెబ్బేరు నవంబర్21 (సి కే న్యూస్)
పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం తో గురువారం కుట్టు మిషన్ ను అందజేశారు.వివరాల్లోకి వెళితే యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి గ్రహణమొర్రి చెవులు సరిగ్గా వినపడవు, అదేక్రమంలో మాటలు సరిగ్గా రావు. తన పెన్షన్ డబ్బులలో నెలకు వేయి రూపాయలు ఇస్తామని కుట్టుమిషను యిప్పించమని స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడిని అడిగింది.ఇట్టి విషయం తెరాస యువనాయకుడు వడ్డె రమేష్ దృష్టికి తీసుకొచ్చారు.మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించారు.యాపర్ల మాజీ సర్పంచ్ ఆనంద్, అడ్వకేట్ కిషోర్ కుమార్ రెడ్డి లు కుట్టుమిషన్ ను మహేశ్వరికి అందించారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటి, మునిస్వామి,రామకృష్ణ,గోఖారి,రవిగౌడ్,అంజి,బాలకృష్ణ,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో సుజాతనగర్ బస్టాండ్ సెంటర్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి భానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ చేతుల మీదన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు.

శ్రీను నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగింది అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవా ఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ 8వ తారీఖున మొదలుకానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న చుట్టు పక్కల తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాల ను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదల తో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ని ఫిబ్రవరి 15 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం అదే విధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడం లో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక డిమాండ్ల సాధన తో పాటు వివిధ సమస్యలు పరిష్కరించి గిరిజన జాతి పక్షాన నిలబడ్డ ఏకైక సంఘం సేవాలాల్ సేన అని చెప్పారు గిరిజన చట్టాలను కాలరాస్తూ ప్రభుత్వ పాలకులు వ్యూహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలను ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ గిరిజన రిజర్వేషన్లకు తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాల లో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచి వేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు అందుకు మనకు మనమే రక్షించు కుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువుల కు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాల ని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 15 కోట్ల బంజారా లు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలి ఐదో ఆరవ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలి పోడు పట్టాలు రాని గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలి 20 ఎకరాలకు రైతు భరోసా పెంచాలి ప్రైవేట్ పరిశ్రమ రంగాలలో సమతా జడ్జిమెంట్ నిబంధనలు అమలు చేయాలి ఉద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకే కల్పించాలని అదేవిధంగా మన లంబాడి బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, రామ్ లాల్ నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్, సేవియా నాయక్, రాంబాబు నాయక్, వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,**
గత 19 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2024-2025 జనవరిలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుట కు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు ఈనెల 24-11-2024 ఆదివారం ఉదయం 9:30 ని: లకు భద్రాచలం ఆర్.టీ.సి బస్ స్టాండ్ వెనుక సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత డా" బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని తెలియజేసారు. నవోదయ మోడల్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరు పూర్తి వివరాలకు సంప్రదించగలరు బ్రిలియంట్ స్కూల్ సారపాక. సెల్:9866283566, 7675040619,

## ధర్మారంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**

ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారంగ్రామంలో ధర్మారం, అయ్యవారిపేట, కొరకల్ గ్రామస్తులు మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గురి రమణయ్య మాట్లాడుతూ మత్స్యకారుల జీవితం కడు దుర్లభం అయినది అని చేపలు పట్టడమే జీవనోపాధి గా గోదావరి తల్లిని నమ్ముకొని జీవిస్తారని వీరిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని రాయితి పైన వలలు, కాటాలు ప్రభుత్వం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మత్స్యకారులందరిని ఉద్దేశించి ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలు, రాయితీలను ఎలా పొందలో తెలియచేశారు.మత్స్యకారుల అందరు చైతన్యవంతులు అవ్వాలని, సోసైటీలో చేరి లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గురి రమణయ్య, రాష్ట్ర సభ్యులు, అలాగే ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గారా తిరుపతి, వైస్ ఎంపీపీ అల్లి సూరిబాబు, బోల్లే సూర్యం, మండల ఉపాధ్యక్షుడు తునూరు రఘుబాబు, మండల కోశాధికారి పానేం సురేష్ ధర్మవరం గ్రామ అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, అయ్యవారిపేట గ్రామ అధ్యక్షుడు తోట సమ్మయ్య, బొల్లె దేవేందర్ మూర్తి, గార సర్వేశ్వరరావు, అల్లి రఘు బాబు, ముత్తేబోయిన నరేష్, మెట్టిపల్లి రఘు, అల్లి శ్రీకాంత్, బోల్లే వీరబ్రహ్మం, గారా భాస్కర్, గారా ముత్తేశ్వర్,దర్ర లక్ష్మీనారాయణ, దర్ర నరసింహారావు, బొల్లె శివకుమార్, బోల్లే శేషుకుమార్,కొప్పుల యశ్వంత్, బొల్లె కోటేశ్వరరావు, ముత్తే బోయిన సత్యం, గారా రాంబాబు ముత్తే బోయిన ప్రసాద్ బోల్లేరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల జనగణన చట్టం ముందు నిలిచేదిగా ఉండాలి



- బి.సి లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి
- బి.సి కమీషన్ కు నివేదించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం

**సి కె న్యూస్, హనుమకొండ:** 75 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మొట్టమొదటి సారి చేపడుతున్న సమగ్ర బి.సి జనగణన చట్టం ముందు నిలిచేవిధంగా ఉండాలని, ఆ దిశగా బి.సి సమాజ సమస్యలను గుర్తించి, సమగ్ర కుల జనగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి తెలంగాణలో కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం చేసే ప్రయత్నాలకు బి.సి సమాజం పక్షాన ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మెన్ సాయిని నరేందర్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతీకుమార్ లు ధన్యవాదాలు తెలుపుతూ 35 డిమాండ్లతో కూడిన తన నివేదికను బి.సి డెడికేషన్ కమీషన్ కు అందించారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బి.సి డెడికేషన్ కమీషన్ బహిరంగ విచారణలో పాల్గొని కమీషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు కు నివేదికను అందించి ప్రసంగించారు. సమగ్ర కుల జనగణన జరపాలని ఆ జనగణన చట్టం ముందు నిలబడే విధంగా సమగ్రంగా ఉండాలని, కుల జనగణలో అతి ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని, బి.సి ల సామాజిక, ఆర్థిక స్థితిగతులను స్పష్టంగా లెక్క వేయాలని, స్త్రీ, పురుషుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి లెక్కలు తీయాలని, విద్యార్హతలు, వృత్తి, స్వంత ఇల్లు, ఆస్తులు, మంచినీటి సౌకర్యాలు, వంట గ్యాస్ తదితర సౌకర్యాల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరారు. భారతదేశానికి వెన్నుముకగా ఉన్న బి.సి సమాజం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, పారిశ్రామికీకరణ తదితర సామాజిక మార్పులు, పాలకుల విధానాల వల్ల కుల వృత్తులు ధ్వంసమై బ్రతుక లేక బలిదానాలు చేసుకుంటున్నారని, ప్రధాన వృత్తులు ధ్వంసమైన నేటి తరుణంలో కుల వృత్తులను ఆధునీకరించి ఆయా కులాల ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వ్యవసాయ పట్టభద్రులను తయారు చేసి తద్వారా వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని, ఉత్పత్తి రంగం నుండి సేవా రంగంలోకి మారిన వారికి నిత్యం పని దొరకక చాలీ చాలని వేతనాల వల్ల అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాలు, ఉపాధి లేకపోవడంతో బి.సి యువత అసంఘటిత రంగంలో సేవ చేస్తుందని తెలిపారు. ప్రైవేటు విద్యా, వైద్య ఖర్చులతో నానాటికి పెరుగుతున్న జీవన ఖర్చులను భరించలేక అప్పుల పాలై కుటుంబాలను విడిచి పారిశ్రామిక నగరాలకు, విదేశాలకు వలసలు పోతున్నారని అన్నారు. ప్రైవేటీకరణలో కార్పొరీకరణ వల్ల పెద్ద మాల్స్ రావడం వల్ల చిరు వ్యాపారాలు, మధ్యస్థ వ్యాపారాలు, విద్యా సంస్థలపై ఆధారపడిన బి.సి సమాజం తీవ్రంగా నష్టపోతుంది. నిరుద్యోగ సమస్య బి.సి సమాజంలో ఎక్కువగా ఉందని నిరుద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాది అవకాశాలు కల్పించాలని అన్నారు. అభివృద్ధి పేరుతో విధ్వంసం జరిగి నిరాశ్రయులైన వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని, గ్రామాల్లో ఉపాధి కరువై పట్టణాలకు వలస వచ్చి అడ్డ మీద కూలీలుగా బతుకుతున్నవారికి, నివాసం లేక, ఫుట్ పాత్ లపై జీవనం గడుపుతున్నారని అలాంటి వారికి ఆసరాగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలని ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఏ వర్గాల్లో లేని క్రిమీలేయర్ విధానాన్ని బి.సి లో ఎత్తి వేయాలని, జాతీయ న్యాయ కళాశాలల్లో, జుడీషియరీలో బి.సి లకు రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి సమాజానికి నష్టం చేస్తున్న ఇ డబ్లు ఎస్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని, చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పోరాటం చేయాలని అన్నారు. బి.సి లు రాజకీయంగా ఎదగడం కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని, మంత్రి పదవుల్లో బి.సి లకు 50 శాతం కేటాయించాలని, పబ్లిక్ సర్వీస్ కమీషన్ల లాంటి నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బి.సి లకు కేటాయించాలని డిమాండు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేయకుండా అమలు చేయాలని. జాతీయ స్థాయిలో జరిగే జనగణనలో బి.సి జనగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. అత్యంత వెనుకబడిన తరగతులు (ఎం బి సి), సంచార జాతుల స్థితిగతులను సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలి. కుల కార్పొరేషన్లను బలోపేతం చేయాలని, ఎం బి సి ల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి విద్యార్థి నాయకులు గొల్లపల్లి వీరాస్వామి, ఒబిసి జాక్ నాయకులు నారాయణగిరి రాజు, మేరు సంఘం నాయకులు వెంకట్రాజ్యం, యాదవ సంఘం నాయకులు సిద్ధిరాజ్ యాదవ్, పెరిక సంఘం నాయకులు వడ్డే రవీందర్ వివిధ సంఘాల నాయకులు డేవిడ్, రమేష్, నయీమొద్దీన్, కత్తుల కవిత, వీరభద్రయ్య, ముదురుకోల విజయ్ కుమార్, ఆలకుంట్ల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు.

- ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.
- మైనార్ల కు వాహనాలు ఇవ్వకూడదు
- అతివేగం ప్రమాదానికి సూచిక
- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,**
బీసీ బాలికల వసతి గృహం నందు వెనుకబడిన తరగతుల వసతి గృహ విద్యార్థిని విద్యారు ధులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి ఇందిరా ఆధ్వర్యంలో భద్రాచలం ట్రాఫిక్ రూల్స్ పై ఎస్సై మధు ప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెంట్ సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని దాని వలన మన ప్రాణాలు సురక్షితంగా క్షేమంగా ఉంటారని మనకోసం ఇంట్లో కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుంది మీరు అర్థం చేసుకొని ఇతరులకు కూడా మీ కుటుంబ సభ్యులకు కూడా దీనిమీద అవగాహన కల్పించాలని ఎస్ఐ మధు ప్రసాద్ సూచించారు. వాహనాలు అతివేగంగా నడపరాదని మరి ముఖ్యంగా మైనర్ల కు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోవాలని దీనివలన ప్రాణా పాయస్థితి ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, రమేష్ వసతి గృహ సంక్షేమ అధికారులు నరసింహారావు, అపర్ణ, అరుణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వ్యవసాయ శాఖ మార్కెట్ A-1 కార్యదర్శి కి వినతి పత్రం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం నవంబర్ 21:-** ఖమ్మం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో ఈరోజు
బత్తిని అప్పారావు షాప్ నెంబర్ 47 అను రైతు వ్యవసాయం కొరకు అప్పుచేసి అప్పుల బాధ తట్టుకోలేక చనిపోయాడు అయితే అతని 47వ నెంబర్ షాపు బి దిలీప్ పేరు మీద ఇవ్వడానికి హెూల్ సేల్ కూరగాయల కమిషన్ వ్యాపారుల సంఘం తీర్మానం చేయించడం జరిగింది ఆ తీర్మాన కాపీని జిల్లా సంఘ%శీ% అధ్యక్ష కార్యదర్శులు తోట రామారావు గొల్ల అవినాష్ కలిసి ఏఎంసీ గ్రేడ్ వన్ సెక్రెటరీ నవీన్ రెడ్డి గారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సమస్యను వెంటనే పరిష్కరిస్తానని వాళ్లకి హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో ఏ వెంకన్న పత్తి రవికుమార్ జి నరసింహారావు %ల%.లింగారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## TRR ఆర్థో అండ్ యాక్సిడెంట్ కేస్ యూనిట్ హాస్పిటల్లో సందర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం నవంబర్ 21:-**
%ఱ==% ఆర్థో అండ్ యాక్సిడెంట్ కేస్ యూనిట్ హాస్పిటల్లో సందర్శించి డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ను ఆశీర్వధించిన భద్రాచలం ఎమ్మెల్యేతెల్ల%శీ% వెంకట్ రావు గురువారం నాడు తో %ఱ==% ఆర్థో అండ్ ఆక్సిడెంట్ యూనిట్ హాస్పిటల్ కు వచ్చి డాక్టర్ను ఆశీర్వదించి సన్మానించిన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి పేరు ప్రఖ్యాతను సంపాదించుకోవాలని డాక్టర్ పదవికి వెన్ని తెచ్చే విధంగా ఉండాలని అదే విధంగా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయం కల్పించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో శీలంశెట్టి వీరభద్రం పాల్గొన్నారు

## వైయస్సార్ విగ్రహ దిమ్మె కూల్చివేతపై టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం...



**సికె న్యూస్ ప్రతినిధి ఎల్. బి నగర్ :** కామినేని చౌరస్తా వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహ దిమ్మెని అభివృద్ధి పేరిట కూల్చడం పై టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.... కాంగ్రెస్ పార్టీ నాయకులతో కామినేని చౌరస్తా వద్దకి తరలివచ్చి నిర్మాణ పనులను పరిశీలించి దిమ్మెను కూల్చివేసిన కాంట్రాక్టర్ ని నిలదీశారు...
ఈ సందర్బంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ....
ఎల్. బి నగర్ %మీూూ% దేవి రెడ్డి సుధీర్ ప్రోత్బలంతోనే అధికారులు, కాంట్రాక్టర్లు వైయస్సార్ విగ్రహ దిమ్మెను కూల్చివేశారని, వెంటనే అధికారులు స్పందించి వైయస్సార్ విగ్రహాన్ని పునర్నిర్మించిన తర్వాతనే కాంట్రాక్ట్ పనులు మొదలు పెట్టాలని, డిమాండ్ చేశారు... అవినీతి ఆర్థిక నేరగాడైన స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ వైయస్సార్ గారి విగ్రహాన్ని ఎప్పటి నుండో తొలగించడానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు...
స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మరియు జిహెచ్ఎంసి అధికారులు, ఇతర కాంట్రాక్టర్లు వైయస్సార్ గారి విగ్రహం విషయంలో జోక్యం చేసుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఎర్రంబెల్లి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు జోగు రాములు, జైపాల్ రెడ్డి,యాదగిరి, అక్రమ్, శ్యామల్ రెడ్డి, పృథ్వీరాజ్, ఇరిగి రమేష్ సుక్క వెంకట్ , స్వామి,నగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## తిరుమల పవిత్రత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: జనసేన



**తిరుపతి సికే న్యూస్ ప్రతినిధి** :తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాన్ని స్థానికులకు టిటిడి పాలకమండలి పునరిద్దించటం హర్షనీయమని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. గురువారం ఉదయం జనసేన పార్టీ ఆధ్వర్యంలో అలిపిరి పాదాలమండపం వద్ద నూట పదహారు కొబ్బరి కాయలు కొట్టి శ్రీవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో గెలిస్తే స్థానికులకు నెలలో మొదటి మంగళవారం దర్శనాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ చేసిన కృషి అభినందనీయమని ఆయన అన్నారు. స్థానికులకు దర్శన భాగ్యం కల్పించిన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడులకు ప్రత్యేక ధన్యవాదాలు ఆయన పార్టీ తరుపున తెలిపారు. కాగా టిటిడిలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులు, ఫారెస్ట్ కార్మికులతోపాటు మిగిలిన విభాగాల్లోని వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మంచిరోజులు రానున్నాయని ఆయన చెప్పారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారని జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఇచ్చి మాట ప్రకారం స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యం టిటిడి కల్పించిందని ఆయన తెలిపారు. తిరుమల పవిత్రను కాపాడే విధంగా టిటిడి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటాయని ఆయన చెప్పారు. టిటిడి నిర్ణయాల పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటేశ్వర రావు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బాబ్జీ, అన్నా యువరాజ్ రెడ్డి, రాజేష్ ఆచ్చారి, మునస్వామి, సుధా, వినోద్ రాయల్, వూసా మాధవరావు, ఆకేపాటి సుభాషిణి, దుర్గా, లతా తదితరులు.ద

## పత్తిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**అడ్డగోలు నిబంధనలతో పత్తి రైతులు అవస్థలు**

**గ్రామీణ రహదారులపై యూజర్ చార్జీలు విధింపు విరమించాలి**

**ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు**

**చిలకలూరిపేట: సికే న్యూస్ ప్రతినిధి** నష్టపోయిన పత్తిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షుడు చంద్ర కొండలరావు కోరారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిందని,దీంతో పాటు పత్తి ధర మరింత పతనమయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట సాగుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు వస్తాయని, లాభాలు లేకపోయినా అప్పులు తీర్చుకోవచ్చని రైతులు భావించారని వెల్లడించారు. ఇలాంటి సమయంలో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నిబంధనల పేరుతో కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేవారు. పత్తిలో తేమ ఉందని పేచి పెడుతున్నారని, నిబంధనల సుడిగుండంలో రైతులు పత్తి అమ్ముకోడానికి అవస్థ పడుతున్నారని వెల్లడించారు. గత్యంతరం లేక పత్తిరైతులు రోడ్లెక్కె పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ, సీసీఐ సమన్వయ లోపం పత్తి రైతులకు శాపంగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పత్తిరైతులను ఆదుకోవాటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ రహదారులపై యూజర్ చార్జీలు విధింపు విరమించాలి

జాతీయ రహదారుల తరహాలో రాష్ట్రంలోని గ్రామీణ రోడ్లపై యూజర్ చార్జీలు వసూలు చేసే విధానాన్ని ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించటం అమానుషమని, ఇది ప్రైవేటీకరణకు దారి తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారుల నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని నిర్ణయించారని,. ఈ ఏజెన్సీలు వాహనదారుల నుంచి నిర్దేశిత యూజర్ చార్జీలు వసూలు చేయడం వల్ల గ్రామీణ ప్రజలపై పెనుభారానికి కారణమౌతుందన్నారు. అసలే పంటలు పండక రైతాంగం సతమతమౌతున్న తరుణంలో రోడ్లపై యూజర్ చార్జీలు వసూలు చేయాలని నిర్ణయించటం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వమే రోడ్ల నిర్వహణ బాధ్యతలు చేపట్టి, యూజర్ చార్జీల భారం లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.

## తిరుమల తరహాలో పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు

**టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు**

**తిరుపతి తిరుచానూరుసికే న్యూస్ ప్రతినిధి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను నవంబరు 28 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గురువారం సాయంత్రం ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పంచమి తీర్థం రోజు భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హోల్డింగ్ పాయింట్లలో ఉండే వేచి ఉండే భక్తులకు సౌకర్యవంతంగా మంచినీరు, అల్పాహారంతో పాటు మరుగుదొడ్లను కూడా అందుబాటులో ఉంచేందుకు ముందస్తుగానే ప్రణాళిక చేసుకోవాలన్నారు. హోల్డింగ్ పాయింట్ల వద్ద అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుని స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైద్య విభాగం అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలను, అంబులెన్సులను ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. సెక్యూరిటీ విభాగం అధికారులు సీసీ కెమెరాలను, అవసరమైనంత సిబ్బందిని ఏర్పాటు చేసుకుని స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశాంచారు.

భక్తలందరికీ అన్నప్రసాదం విరివిగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా నిర్వహించే స్టేజ్ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వైట్ వాష్, కలర్ పెయింటింగ్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ఆర్చిలు ఏర్పాటు చేసి హారితి పాయింట్స్ కోసం లైన్ లు, బారికేడ్లు, చైన్ లింక్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తిరుచానూరులో ఫల, పుష్ప ప్రదర్శనను భక్తులు ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, ఎఫ్ఏసీఏఓ బాలాజీ, సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో ఈవో గోవింద రాజన్, ఇతర తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ప్రణాళిక రూపొందిద్దాం.

**-తొమ్మిదవ మండల మహాసభ ను జయప్రదం చేయండి.**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.బ్రహ్మాచారి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,** చర్లలో రానున్న మూడు సంవత్సరాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై నిర్వహించే ప్రజా పోరాటాల ప్రణాళికను రూపొందించడానికి జరిగే చర్ల మండల 9వ మహాసభకు బడుగు బలహీన వర్గాల ప్రజలు, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, మండల కమిటీ సభ్యులు విధిగా హాజరై మండల మహాసభ ను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు కే .బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. ప్రతి మూడు సంవత్సరాల కు ఒకసారి ఎంతో ఉత్సాహంగా పండగ వాతావరణం లో జరుపుకునే ఈ మహాసభలో మండల వ్యాప్తంగా ఉన్న ఎన్నో ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిపై తీర్మానాలు చేసి పోరాటాల ప్రణాళికను రూపొందించి ప్రజల ప్రజా సంక్షేమానికి పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళా సమస్య, అగ్నిమాపక కేంద్రం సమస్య, వద్దిపేట చెక్ డాం సమస్య, మేజర్ గ్రామ పంచాయతీ లో డంపింగ్ యార్డ్ సమస్య తాగు సాగు నీటి సమస్య విద్యా వైద్యం సమస్య తోపాటు ఎన్నో సమస్యలను వెలుకు తీసి వాటిపై జిల్లా మండల కమిటీలు తీర్మానం చేసి రాష్ట్ర కమిటీ కి నివేదిక సమర్పించాల్సి ఉన్నందున ప్రతి ఒక్క సిపిఎం పార్టీ కార్యకర్త స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగే 9వ మండల మహాసభకు ఇదిగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, పామారు బాలాజీ పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేసిన లయన్స్ క్లబ్






- అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి
- పీఎంజేఎఫ్ లయన్ రేపాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ 21:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని పి ఎం జె ఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్, లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావులు అన్నారు. గురువారం కూసుమంచి, చేగొమ్మ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఒక్కో పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. యువజన సాధికారిక జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విద్యార్థుల అభ్యున్నతి కాంక్షిస్తూ చేగమ్మ కూసుమంచి పాఠశాలల విద్యార్థులకు ఒక్కో పాఠశాలకు పదివేల రూపాయలు విలువ చేసి రెండు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, పిడీజి పీఎంజేఎఫ్ లయన్ మోతుకూరి మురళీధర్, లయన్ డాక్టర్ డి పి సి రావు, విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, వి వెంకయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు డి విక్రమ్ రెడ్డి, టి చంద్రశేఖర్, పిడిఎస్ రాజు, బి పాపారావు తదితరులు పాల్గొన్నారు

# సుజాతనగర్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన మాలోత్ రమాదేవి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ, మాలోత్ రమాదేవికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానం చేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్, సీతంపేట బంజర మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు గుగూలోత్ నెహ్రూ కోపరేటివ్ డైరెక్టర్ గూగులోతు చందర్ నాపార్టీ బిఆర్ఎస్ పార్టీ సీతంపేట బంజారా గ్రామ అధ్యక్షులు గుగూలోత్ భాస్కర్ సి పీ ఎం పార్టీ మండల నాయకులు భూక్యా శంకర్ గూగుల్ దేవిజా గుగులోత్ వీరు గూగులోత్ మంగణ మాలోత్ శంకర్ గూగులోతు బాలు తదితరులు కలిసి ఘనంగా సన్మానించినారు.

# పార్కులను పరిశుభ్రంగా ఉంచండి.

- నీటి సాంద్రత పరీక్షలు తప్పక నిర్వహించండి.
- కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి నవంబర్ 21 గోదావరి విలేఖరి** :తిరుపతి నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తున్న పార్కుల్లో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని వినాయక సాగర్ లో పారిశుద్ధ్య పనులను, త్రాగునీటి సాంద్రత పరీక్షలను గురువారం ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి కమిషనర్ తనిఖీ తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో నీటి పై పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని, అలాగే వాకింగ్ ట్రాక్ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులను నియమించి ప్రత్యేకంగా నిత్య పర్యవేక్షణ చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాకర్స్ తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆటోనగర్, తదితర ప్రాంతాల్లో నీటి సాంద్రత పరీక్షలను తనిఖీ చేశారు. నగరంలో ఎక్కడ కలుషిత నీరు అనే మాట రాకూడదని, ప్రతి రోజూ తప్పకుండా నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, ఏ.ఈ.కామ్. ప్రతినిధులు బాలాజి, అనిల్, తదితరులు ఉన్నారు.



అద్భుతమైన పోజులు

# 2024 లో నాలుగు రిలీజ్ లు.. అయినా కూడా..?



రామ్ పూరీ జగన్నాథ్ కాంబోలో ఇస్మార్ట్ శంకర్ కు సీక్వెల్ గా వస్తున్న సినిమా డబుల్ ఇస్మార్ట్. ఇస్మార్ట్ శంకర్ లో ఉన్న హీరోయిన్స్ నే ఇందులో రిపీట్ చేస్తాడని అనుకోగా పూరీ ఫోకస్ లోకి కొత్త భామ కావ్య థాపర్ వచ్చి చేరింది. ఈ మాయ పేరేమిటో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కావ్య థాపర్ ఏక్ మిని కథ సినిమాతో సక్సెస్ అందుకుంది. ఈ ఇయర్ ఈగల్, ఊరు పేరు భైరవకోన సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది కావ్య. అందులో ఒక సినిమా సక్సెస్ అవ్వగా మరోటి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు అమ్మడు మరో సినిమా రిలీజ్ కు రెడీ అయ్యింది.

రామ్ తో కలిసి డబుల్ ఇస్మార్ట్ సినిమా చేసిన కావ్య ఈ సినిమాతో తన గ్లామర్ యాంగిల్ ని చూపించాలని చూస్తుంది. పూరీ సినిమాల్లో హీరోయిన్స్ అంటే సంథింగ్ స్పెషల్ గా ఉంటారు. ఒక్కసారి పూరీ చేతుల్లో పడ్డాడు అంటే అప్పటివరకు ఉన్న ఇమేజ్ డబు అవుతుంది. అందుకే డబుల్ ఇస్మార్ట్ మీద అమ్మడు అంచనాలు పెట్టుకుంది. కెరీర్ లో అన్ని ప్రయోగాలు చేయాలని ఉందన్న కావ్య యాక్షన్ సినిమాల మీద తన ఆసక్తి బయట పెట్టింది.ఇక చిరంజీవి, ఎన్టీఆర్ ల డాన్స్ అంటే ఇష్టం అంటున్న అమ్మడు చరణ్, నాని లాంటి స్టార్స్ తో నటించాలని ఉందని అంటుంది. డబుల్ ఇస్మార్ట్ లో అమ్మడు యాక్షన్ సీన్స్ కూడా చేసిందని టాక్. ఐతే రామ్ తో కలిసి నటించడం సంతోషంగా ఉందని అంటున్న అమ్మడు స్టార్ హీరోలతో కలిసి నటించాలని ఉందన్న కోరికను బయట పెట్టింది. ఐతే ఇస్మార్ట్ శంకర్ ఆడిషన్ కు వస్తే అప్పుడు ఛాన్స్ ఇవ్వని పూరీ డబుల్ ఇస్మార్ట్ లో అవకాశం ఇచ్చాడు.ఇక ఈ ఇయర్ ఆల్రెడీ ఈగల్, భైరవకోన సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కావ్య గురువారం డబుల్ ఇస్మార్ట్ తో వస్తుంది. నెక్స్ట్ అమ్మడు గోపీచంద్ విశ్వం సినిమాలో కూడా నటిస్తుంది. సో 2024 లో అమ్మడు ఏకంగా నాలుగు సినిమాలతో ఆడియన్స్ ని అలరిస్తుంది. ఐతే ఫస్ట్ హాఫ్ లో వచ్చిన రెండు సినిమాలు ఆమె కెరీర్ కు అంత గొప్పగా ఉపయోగపడలేదు కానీ డబుల్ ఇస్మార్ట్ మాత్రం కచ్చితంగా అమ్మడికి మరిన్ని ఛాన్సులు వచ్చేలా చేస్తుందని

# మెల్లగా గ్లామర్ డోస్ పెంచుతున్న ఈషా రెబ్బా



తెలుగు సినీ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటి ఈషా రెబ్బా. మోడలింగ్ నుంచి హీరోయిన్‌గా ఎదిగిన ఈషా, తన సహజమైన నటనతో పాటు అందంతో కూడా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇటీవలే ఆమె ఎల్లో చీరలో కనిపించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఆమెకు ఉన్న క్రేజ్‌ను మరింత పెంచాయి. ఆమెకి మేకోవర్ అందించిన టీమ్ కూడా ఎంతో శ్రద్ధతో ఈ లుక్‌ను సృష్టించడంలో సహకరించింది.చీరలో సంప్రదాయిక అందం మరియు లేటెస్ట్ గ్లామర్ డోస్ తో ఈషా లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈషా కెరీర్ ఆరంభం "అంతకు ముందు, ఆ తర్వాత" వంటి సినిమాల ద్వారా మోస్ట్ ప్రామిసింగ్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. కానీ ఆమెకు విస్తృతంగా గుర్తింపు తెచ్చిన చిత్రం "అ!". ఆ సినిమాలోని ఆమె పాత్ర ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది.తరువాత, అమీ తుమీ, బ్రాండ్ బాబు, దర్శకుడు వంటి చిత్రాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ, ఆమె కెరీర్‌లో మరింతగా ముందుకు దూసుకెళ్లింది. ఈషా రెబ్బా హైదరాబాద్ అమ్మాయే. తెలుగు హీరోయిన్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకున్న అమ్మడు ఎలాంటి పాత్ర చేసినా కొత్తగా ఉంటుందని చెప్పవచ్చు. ఇక సోషల్ మీడియాలో ఆమె లైఫ్‌ను, స్టైల్ కు సంబంధించిన విశేషాలను షేర్ చేసుకుంటూ ఉంటుంది.ప్రతిసారి కొత్త ఫోటోషూట్ల ద్వారా ఆమె తన ఫ్యాషన్ ఐకాన్ ఇమేజ్‌ను కాపాడుకుంటూ, తనకు ఉన్న అభిమానులకు స్ఫూర్తి ఇస్తూ ఉంటోంది. ఈ ముద్దుగుమ్మ అందం మాత్రమే కాదు, తన అభినయం ద్వారా కూడా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సాధించింది. ఇక చివరగా ఈషా సుధీర్ బాబు హీరోగా నటించిన మామా మశ్చీంద్ర సినిమాలో నటించింది. అయితే ఆ సినిమా అంతగా ఆడలేదు. ప్రస్తుతం మరో చిన్న సినిమాలో నటిస్తున్నట్లు సమాచారం.



ముక్తి మోహన్ లుక్ మిమ్మల్ని ఫ్యాషన్‌తో ప్రేమలో పడేలా చేస్తుంది